క్లుప్తంగా

మురుగులమ్మకు ప్రత్యేక పూజలు


మురుగులమ్మ అమ్మవారు

అంబాజీపేట: ఇరుసుమండ గ్రామంలో వేంచేసి ఉన్న మురుగులమ్మ అమ్మవారి తీర్థాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి గ్రామ ఆడపడుచులు చలివిడి, పానకాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం రాత్రి అమ్మవారి జాతర కనుల పండవగా జరిగింది. జాతరలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఘనంగా రావులమ్మ తీర్థం

అయినవిల్లి: అయినవిల్లి గ్రామ దేవత రావులమ్మ అమ్మవారికి మంగళవారం తీర్థ మహోత్సవం జరిగింది. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కుబడులు సమర్పించారు. గ్రామ ఆడపడుచులతో ఆలయం కళకళలాడింది.

ఉత్తమ సేవలకు గుర్తింపు


సైన్స్ ఉపాధ్యాయుడు శివసత్యప్రసాద్ దంపతులను సత్కరిస్తున్న ఉపాధ్యాయ సిబ్బంది

అయినవిల్లి: వృత్తిపరంగా ఉత్తమ సేవలు అందించిన వారికి గుర్తింపు దానికదే వస్తుందని పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. మంగళవారం మాగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయునిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన గుద్దటి శివసత్యప్రసాద్ దంపతులను పాఠశాల కమిటీ సభ్యులు, తోటి ఉపాధ్యాయ సిబ్బంది సత్కరించారు. శివసత్యప్రసాద్ సైన్స్ ఉపాధాయునిగా విద్యార్థులకు అందించిన సేవలను కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ


కలవచర్లలో ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేస్తున్న ఆరోగ్య సిబ్బంది

ఆలమూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్ఆర్జీఈఎస్ పథకం కింద ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం చురుగ్గా జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎన్ఆర్జీఈఎస్, వైద్యారోగ్యశాఖల అధికారులు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఆయా గ్రామాల్లో ఉపాధి పనులు చేస్తున్న ప్రదేశాలకు ఆరోగ్య సిబ్బంది వెళ్లి ఎండ తీవ్రత నుంచి రక్షణ పొందేందుకు ఈఓఆర్ఎస్ ప్యాకెట్లను కూలీలకు అందజేస్తున్నట్లు ఏపీఓ ప్రసాద్ తెలిపారు. మంగళవారం మండలంలోని కలవచర్లలో సూర్యారావుపేట, పెదపళ్ల, సంధిపూడి, నవాబుపేట గ్రామాల్లో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు ఈఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు.

వైఎస్సార్ సీపీ ప్రచారం


రామేశ్వరంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు

సఖినేటిపల్లి: మండలంలోని రామేశ్వరంలో మంగళవారం వైఎస్సార్ సీపీకి మద్దతుగా నాయకులు, యూత్ సభ్యులు ఎన్నికల ప్రచారం చేశారు. రాజోలు ఎమ్మెల్యే అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు, అమలాపురం ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావులను గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. మాజీ సర్పంచ్ సరెళ్ల విజయ్ ప్రసాద్, చెల్లింగి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

యానాం: స్థానిక ఆర్ఏఓ కార్యాలయంలో ఉద్యోగిగా సేవలందిస్తున్న గెద్దం పెద బాలయోగి(45) ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి మృతి చెందారు. ఆయన మృతికి ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పలు దళిత ఉద్యోగ సంఘాల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. దళిత నాయకులు కొల్లు నూకాంబరం, తిరుకోటి నాగేశ్వరరావు, సబ్బతి శ్రీనివాసరావు, గెద్దం వెంకట్రావు, పాము సత్యనారాయణ తదితరులు పెదబాలయోగి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

ఎన్నికల ప్రచారం

మామిడికుదురు: రాజోలు నియోజకవర్గ జనసేన అభ్యర్థి దేవ వరప్రసాద్ మంగళవారం గెద్దాడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్‌మాధుర్‌తో పాటు తనను గెలిపించాలని కోరారు. జెడ్పీ మాజీ చైర్మన్ నామన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పి.గన్నవరం: మండలంలోని యర్రంశెట్టివారిపాలెం, పి.గన్నవరం గ్రామాల్లో జనసేన పార్టీ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

చంద్రబాబుకు బుద్ధి చెబుదాం..

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు
- రాజోలులో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం


పెదతిప్పలో గొల్లపల్లి సూర్యారావును సత్కరిస్తున్న సంఘ సభ్యులు

రాజోలు: బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుని వదిలేస్తున్న చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు పిలుపునిచ్చారు. మంగళవారం రాజోలులో ఇంటింటా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్‌కు కరపత్రాన్ని అందజేసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్‌కు చంద్రబాబు వెన్నుపోటు పొడిచారన్నారు. చంద్రబాబు నాటి నుంచి బీసీ కార్డు ఉపయోగించి బీసీలను మోసం చేస్తూనే ఉన్నారన్నారు. బీసీ.. బీసీ.. అంటూ దొంగ జపం చేసి బీసీలను పల్లకీ మోసే బోయలుగానే మార్చారన్నారు. 40 ఏళ్ల ఇండస్ట్రీ అంటూ గొప్పలు చెప్పుకొనే చంద్రబాబు ఏనాడైనా దళితులకు, బీసీలకు రాజ్యసభ సీటును కేటాయించారా అని ప్రశ్నించారు. రాజ్యసభ సీట్లు కేవలం చంద్రబాబు సొంత సామాజిక వర్గాలకు, రూ.కోట్లు కుమ్మరించే వారికే కట్టబెడుతూ దళితులను, బీసీలను మోసం చేస్తూనే వచ్చారన్నారు. కేవలం ఐదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీలను, ఎస్సీలను రాజ్యసభకు పంపి గౌరవించారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ ఫలాలు నేరుగా లబ్ధిదారులకు అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి రాపాక, రాజోలు అసెంబ్లీ అభ్యర్థిగా తనను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.


రాజోలులో ఎన్నికల ప్రచారం చేస్తున్న గొల్లపల్లి సూర్యారావు

మండల పార్టీ అధ్యక్షుడు కట్టా శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యులు మట్టా శైలజ, సర్పంచ్ రేవు జ్యోతి, ఎంపీటీసీ సభ్యులు చెల్లింగి లక్ష్మీఈశ్వరి, కొపనాతి పుష్పలత, మాజీ సర్పంచ్ మట్టా కృష్ణ కుమారి, సూర్యబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కోటిపల్లి ఏస్తేరురాణి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తెన్నేటి కిశోర్, ఐటీ కార్యదర్శి సూరిశెట్టి బాబి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొప్పాడి దుర్గారావు, నాయకులు దార్ల పెదబాబు, మట్టా ఏడుకొండలు, చెల్లుబోయిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


రాజోలులో న్యాయవాదులను కలసిన రాపాక వరప్రసాదరావు, గొల్లపల్లి సూర్యారావు

న్యాయవాదులకు అండగా సీఎం జగన్

రాష్ట్రంలోని న్యాయవాదులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలిచారని అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు, రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. ఎమ్మెల్యే రాపాక, మాజీ మంత్రి గొల్లపల్లి కలసి రాజోలు బార్ అసోసియేషన్ న్యాయవాదులను కలిశారు. జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. లా నేస్తం ద్వారా యువ న్యాయవాదులకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. రాజోలు బార్ అసోసియేషన్‌కు విచ్చేసిన రాపాక, గొల్లపల్లిలను అధ్యక్షుడు మామిడిశెట్టి సాయిబాబు, ప్రధాన కార్యదర్శి గొల్లమందల స్టాలిన్ మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు. ప్రభుత్వ న్యాయవాది యర్రంశెట్టి అయ్యప్పనాయుడు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దిగుమర్తి భాస్కరరావు, ఉపాధ్యక్షుడు చింతా ప్రసాద్, న్యాయవాదులు జాలెం భాస్కరరావు, తాడి సంజీవరావు, సిర్రా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ రుణం తీర్చుకుంటాం

మలికిపురం: వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, తద్వారా సంక్షేమ పథకాలను అందించిన జగన్ రుణం తీర్చుకుంటామని రామరాజులంక గ్రామం పెదతిప్ప ఎస్సీ సంక్షేమ సంఘం పేర్కొంది. ఆ సంఘం ఆధ్వర్యంలో రాజోలు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావుతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎస్సీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు జొన్నల వెంకటేశులు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యేగా గొల్లపల్లి సూర్యారావును, ఎంపీగా రాపాక వరప్రసాదరావులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని సంఘం పేర్కొంది. అనంతరం గొల్లపల్లిని ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుతున్న పథకాలు మరింత మెరుగ్గా అమలయ్యేలా సీఎం జగన్ ప్రణాళిక చేశారన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నల్లి శివకుమార్, సీసీఎస్ సొసైటీ అధ్యక్షుడు నల్లి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ కార్యదర్శి నల్లి సూర్య, ఉపాధ్యక్షుడు తాడి చిట్టిబాబు, చిన్ని, శ్రీను, శ్యాంబాబు, రాజశేఖర్ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా 'జొన్నపల్లి'


నియామక పత్రం అందుకుంటున్న ఆలమూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ

ఆలమూరు: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలోని బార్ అసోసియేషన్‌కు మంగళవారం ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. అధ్యక్ష పదవికి జొన్నపల్లి సత్యనారాయణ, కె.సునీల్‌కుమార్, కేవీవీ సాయిరాం పోటీ పడ్డారు. బార్ అసోసియేషన్‌లో 53 మంది సభ్యులుండగా, 49 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇందులో జొన్నపల్లికి 30, సునీల్‌కుమార్‌కు 19 ఓట్లు పడ్డాయి. దీంతో ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా బాధ్యతలు నిర్వహించిన అంగర బింధు మాధవరావు అసోసియేషన్‌కు జరిగిన ఎన్నికల్లో జొన్నపల్లి గెలిచినట్లు ప్రకటించారు. అలాగే ఉపాధ్యక్షులుగా వి.నరసింహమూర్తి, కార్యదర్శిగా సీహెచ్ సతీష్, సంయుక్త కార్యదర్శిగా జి.రాజశేఖర్, కోశాధికారిగా బీవీ ప్రసన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. న్యాయవాదులు ఎస్.సత్యనారాయణ, ఎం.మహేశ్వరరావు ఎన్నికల సహాయ అధికారులుగా వ్యవహరించారు. బార్ అసోసియేషన్ అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అధ్యక్షునిగా ఎన్నికైన జొన్నపల్లి తెలిపారు.

సందీప్ ట్రస్ట్ సేవలు అభినందనీయం


వాడపాలెం శిబిరంలో సేవలందిస్తున్న వైద్యులు, సిబ్బంది

కొత్తపేట: సందీప్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని పిల్లల వైద్య నిపుణుడు కె.శ్రీమన్నారాయణ, కంటి వైద్య నిపుణుడు గంధం రామారావు అన్నారు. వాడపాలెంలో వైద్య విద్యార్థి బండారు సందీప్ 36 జయంతిని పురస్కరించుకుని సందీప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు బండారు పెదవెర్రియ్య (చిట్టిబాబు)– సత్యవేణి దంపతుల ఆధ్వర్యంలో సందీప్ వైద్య, సేవా భవనం వద్ద మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో సుమారు 500 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. వైద్యులు శ్రీమన్నారాయణ, వీఎస్ఎస్ఎన్ మూర్తి, గంధం రామారావు, సూర్యనారాయణ మూర్తి, కడి రమేష్, కేవీ రమణకుమార్, వయ్యాపుల సురేష్‌బాబు, పీజీ ఖాసిమ్‌ఖాన్, జి.దీపక్‌చక్రవర్తి, గణాధిపతి, మెంటే ఉదయభాస్కరరావు సేవలందించారు. ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి చెందిన టెక్నీషియన్లు సుమారు 120 మందికి పరీక్షలు చేసి 20 మందిని ఆపరేషన్లకు సిఫార్సు చేశారు. వానపల్లి ఆర్కే డయోగ్నోస్టిక్ సెంటర్ వారు 171 మందికి షుగర్ పరీక్షలు నిర్వహించారు.

సీబీఎస్ఈ సిలబస్‌పై శిక్షణ ప్రారంభం

యానాం: నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో సీబీఎస్ఈ సిలబస్‌ను అమలు చేస్తున్న నేపథ్యంలో ప్రధానోపాధ్యాయులకు ఐదు రోజుల పాటు జరిగే ఇన్‌సర్వీస్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రాంతీయ విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణ్‌ప్రవీణ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠ్య ప్రణాళికలో ప్రధాన అంశాలు, పాఠ్యాంశాలకు అనువైన వివిధ బోధనా పద్ధతులు, మూల్యాంకన విధానాలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగం తదితర అంశాల గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఉపాధ్యాయులంతా శిక్షణను సద్వినియోగం చేసుకుని మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కోరారు.

నమ్మకానికి చిరునామా సీఎం జగన్


పుల్లేటికుర్రులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వేణుగోపాలరావు

- ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు

అంబాజీపేట: రాష్ట్ర రాజకీయాల్లో నమ్మకానికి చిరునామాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారని వైఎస్సార్ సీపీ పి.గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. మంగళవారం పుల్లేటికుర్రులో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి వేణుగోపాలరావుకు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ అందరికీ విద్య, వైద్యం, ఉపాధి కల్పించిన జగనన్నకు రాష్ట్ర ప్రజలంతా అండగా ఉన్నారన్నారు. జగనన్న పాలనలో ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉన్నారని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను ప్రజలు గెలిపించబోతున్నారన్నారు. జగనన్న ఐదేళ్ల పాలనలో పేదలకు ఎంతో మేలు చేశారని, అన్ని వర్గాల ప్రజల మెప్పు పొందిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ మాత్రమేనని తెలిపారు. మరో సారి జగనన్నను గెలిపించుకోవాలని అంతా సిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునేందుకు జరిగే సాధారణ ఎన్నికలు కావని, వచ్చే ఐదేళ్లలో ఇంటింటి అభివృద్ధి, ప్రతి పేదవాడి భవిష్యత్‌ను నిర్దేశించే చారిత్రాత్మక ఎన్నికలన్న వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగుతాయన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి తనను, ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాద్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వేణుగోపాలరావు కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నేలపూడి స్టాలిన్‌బాబు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షుడు దొమ్మేటి సత్యమోహన్, ఎంపీటీసీ సభ్యులు వడలి కృష్ణమూర్తి, కుసుమ వెంకటేష్, నీతిపూడి వెంకటరమణ, నందుల ఆదినారాయణ, చిట్టూరి రాధాభాయ్, ముత్తాబత్తుల సోమసుందరం, కొర్లపాటి కోటబాబు, ఆదుర్తి నారాయణమూర్తి, కాంద్రేగుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం


బొబ్బర్లంకలో ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు

- బొబ్బర్లంకలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ప్రచారం
- అడుగడుగునా జన నీరాజనం

ఆత్రేయపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పేదల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేసిందని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన బొబ్బర్లంక గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ హయాంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు సిఫార్సులు చేసిన వారికే పథకాలు అందేవన్నారు. ప్రస్తుతం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పారదర్శకంగా, అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలు చేస్తుందని వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తొలుత ఆయనకు పెద్ద సంఖ్యలో మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు మళ్లీ పట్టం కట్టండి


కొత్తపేటలో ప్రచారం చేస్తున్న అముడా చైర్మన్ డేవిడ్‌రాజు

కొత్తపేట: రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డికి మళ్లీ పట్టం కట్టాలని అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు అన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి, అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు తరపున మంగళవారం డేవిడ్‌రాజు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ చూడని విధంగా జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమ పథకాలు అమలు జరిగాయన్నారు. పంచాయతీ సభ్యుడు బొక్కా లోకేష్, పార్టీ నాయకుడు బెజవాడ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని గెలిపించుకుందాం..

సఖినేటిపల్లి: రానున్న ఎన్నికల్లో మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే గెలిపించుకుంటే పథకాలు యథాతథంగా అమలవుతాయని జగనన్న కన్వీనర్ల సారథి నల్లి మోహన్ అన్నారు. మంగళవారం సఖినేటిపల్లిలంకలో గ్రామ శాఖ అధ్యక్షుడు చల్లా నాగరాజు అధ్యక్షతన సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, బూత్ కోర్ కమిటీ సభ్యులతో మేము సిద్ధం, మా బూత్ సిద్ధం పేరుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి సిద్ధం కిట్లను మోహన్ పంపిణీ చేశారు. అనంతరం నల్లి మోహన్ మాట్లాడుతూ బూత్‌ల పరిధిలో ఓటింగ్ శాతం పెరిగేలా తగిన కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. నాయకులు ముత్యాల నాని, వాడపల్లి రాజబాబు, నడింపల్లి వెంకట సుబ్బరాజు, బళ్ల రంగారావు, ఎల్లమెల్లి కిశోర్, చింతా పండు, నడింపల్లి శ్రీరామచంద్రరాజు, రామలింగరాజు, గొల్లమందల నరసింహమూర్తి, ముత్యాల రామారావు తదితరులు పాల్గొన్నారు.


సఖినేటిపల్లిలంకలో మేము సిద్ధం, మా బూత్ సిద్ధం కార్యక్రమంలో కిట్లు పంపిణీ చేస్తున్న మోహన్

పక్కాగా పింఛన్ల పంపిణీ

- నేటి నుంచి లబ్ధిదారుల ఖాతాల్లో జమ
- మిగిలిన వారికి ఇంటి వద్దే అందజేత

మామిడికుదురు: వివిధ సామాజిక పింఛనుదారులు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం పక్కా చర్యలు తీసుకుంది. మామిడికుదురు మండలంలో 10,221 మంది పింఛదారులకు రూ.2.93 కోట్లు పంపిణీ చేసేందుకు కార్యాచరణ చేపట్టామని ఎంపీడీఓ ఎస్.వేణుగోపాలరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా బుధవారం నుంచి పింఛన్ల సాయం అందజేస్తామన్నారు. 7,313 మందికి రూ.2.19 కోట్లు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో డీబీటీ ద్వారా జమ చేస్తామన్నారు. మిగిలిన 2,906 మందికి రూ.74.46 లక్షలను సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటి వద్దనే అందజేసేందుకు కార్యాచరణ చేపట్టామన్నారు. బ్యాంకు ఖాతాలు లేనివారు, మంచంపై నుంచి లేవలేని దివ్యాంగులు, దీర్ఘకాలిక రోగులకు ఇంటి వద్దనే పెన్షన్ అందిస్తామన్నారు.


మామిడికుదురులో పింఛన్ల పంపిణీపై సమీక్షిస్తున్న ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి

అంబాజీపేట: మండలంలోని పలు గ్రామాల్లోని పింఛనుదారులకు మే నెల పింఛను నగదు వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ అవుతుందని ఎంపీడీఓ కె.వరలక్ష్మి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో 9,436 మంది పింఛనుదారులు ఉన్నారన్నారు. 75 శాతం మంది బ్యాంక్ అకౌంట్‌లకు సొమ్ము జమ చేస్తామన్నారు. మిగిలిన 25 శాతం మందికి ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తామన్నారు. పింఛనుదారులు సచివాలయం వద్దకు వెళ్లవద్దని, ఒకవేళ పెన్షన్ బ్యాంకు ఖాతాకు జమ కాకపోతే సంబంధిత సచివాలయ సిబ్బంది 2, 3 తేదీల్లో ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు ఇస్తారన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చర్యలు

- ఎంపీపీ మార్గన గంగాధరరావు
- కొత్తపేటలో మండల పరిషత్ సమావేశం


కొత్తపేట మండల పరిషత్ సమావేశంలో సమీక్షిస్తున్న ఎంపీపీ మార్గన గంగాధరరావు

కొత్తపేట: ప్రస్తుత వేసవిలో భూగర్భ జలాలు అడుగంటే అవకాశం ఉన్నందున గ్రామాల్లో తాగునీరు సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ మార్గన గంగాధరరావు ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వివిధ అంశాలపై సమీక్షించారు. తాగునీటి సరఫరాపై ఎంపీపీ ఆరా తీశారు. గంటిలో ఇంకా సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని ఆ గ్రామ ఎంపీటీసీ సభ్యుడు ముళ్ల జనార్దనరావు ప్రస్తావించారు. దానిపై సంబంధిత శాఖ ఏఈ పి.పద్మ వివరణ ఇస్తూ నీరు వదిలిన సమయంలో అనేక మంది మోటార్ల ద్వారా ట్యాంకులకు ఎక్కించుకోవడం వల్ల ఇతరులకు నీరు వెళ్లడం లేదన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ దీనిపై పంచాయతీ ద్వారా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పైపులైన్లు, చేతిపంపుల మరమ్మతులు తక్షణం చేయాలని సూచించారు. ఇరిగేషన్ చానళ్ల ద్వారా గ్రామాల్లో చెరువులు నింపాలన్నారు. ఆసరా పథకం ద్వారా డ్వాక్రా సంఘాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల కోడ్ రాక ముందే నిధులు విడుదల చేసినా ఇంకా కొన్ని గ్రూపుల ఖాతాలకు ఎందుకు సొమ్ము జమ కాలేదని వైఎస్సార్ క్రాంతిపథం ఏపీఎంను ఆరా తీశారు. దీనిపై బ్యాంకర్లను కలిసి వెంటనే జమ అయ్యేలా చూడాలని ఎంపీపీ సూచించారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు పింఛన్లు జమ చేస్తారన్న విషయం అందరికీ చేరవేయాలని వాడపాలెం ఎంపీటీసీ సభ్యుడు నేలపూడి భీమరాజు అన్నారు. అనంతరం పలు శాఖలపై సమీక్షించారు. సర్పంచులు రెడ్డి చంటి, దూనబోయిన నవదీప, పలువురు ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ చేసినవారికి సత్కారం


లెక్చరర్ సత్యనారాయణరాజును సత్కరిస్తున్న డీఐఈవో సోమశేఖరరావు, ప్రిన్సిపాల్ కోటిలింగం తదితరులు

అమలాపురం టౌన్: స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉద్యోగ విరమణ చేసిన లెక్చరర్ గాదిరాజు వెంకట సత్యనాయణరాజు, రికార్డ్ అసిస్టెంట్ సన్నపు సూర్యనారాయణల వీడ్కోలు సభ కళాశాలలో మంగళవారం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ కవల కోటిలింగం అధ్యక్షతన జరిగిన ఈ వీడ్కోలు సభకు డీఐఈవో వనుము సోమశేఖరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పదవీ విరమణ అనేది ఉద్యోగానికే కాని ఉత్సాహానికి కాదన్నారు. 37 ఏళ్ల పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉద్యోగులుగా పనిచేసిన వారి సేవలను ప్రిన్సిపాల్ కోటిలింగం కొనియాడారు. అనంతరం ఉద్యోగ విరమణ చేసిన లెక్చరర్ వెంకట సత్యనారాయణరాజు, రికార్డ్ అసిస్టెంట్ సూర్యనారాయణలను దుశ్శాలువాలతో సత్కరించారు. రాజోలు, మారేడుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ శాంతకుమారి, పి.కర్ణారావు, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.